Sakshi

Target Smart Cities

Date: 10/07/2015 | Edition: Hyderabad | Page: 12 | Source: Bureau | Clip size (cm): W: 35 H: 16

Clip: 1 of 1

స్మార్ట్ సిటీస్ లక్ష్యంగా



- గచ్చిబౌలి త్రిబుల్ ఐటీలో మెగా హ్యాక్‌థాన్ ఆరంభం
- సమస్యలు ఏవైనా 24 గంటల్లో అప్లికేషన్‌తో పరిష్కారం

లాంటి సమస్యలకైనా పరిష్కారాలను కనిపెట్టడం వారికి ప్రోగ్రామ్‌తో
టిన విద్య. ఒకరికి ఒకరు తోడై జట్టు కట్టి కంప్యూటర్ ప్రోగ్రామ్‌లతో
స్తే పడతారు. టెక్ స్టార్టప్ కల్చర్‌తో నగరంలో మొదలైన హ్యాక్‌థాన్
ప్పుడు మెగా హ్యాక్‌థాన్‌గా మారింది. ఒకేసారి వందలాది మంది సాఫ్ట్
ర్ ప్రోగ్రామర్‌లు ఒక్క చోట చేరి సమస్యలకు కంప్యూటర్ ప్రోగ్రామిం
ద్వారా పరిష్కారాలను కనుగొనడమే పనిగా పెట్టుకున్నారు. సమస్య
వైనా 24 గంటల్లో పరిష్కారం చూపాలి. ఇదే హ్యాక్‌థాన్ లక్ష్యం.

-ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ

హైదరాబాద్‌కు ప్రతిష్ఠాత్మకం

వందలాది మంది ఐటీ నిపుణులు, విద్యార్థులతో కలిసి నిర్వహిస్తున్న ఈ మెగా హ్యాక్‌థాన్ హైదరాబాద్ నగరానికి ఎంతో ప్రతిష్ఠాత్మకమైందిగా చెప్పవచ్చు. ఏడాది కాలంగా 7 రకాలు హ్యాక్‌థాన్‌ను నిర్వహించగా, ఇప్పుడు వారందరినీ ఒక్కటిగా చేస్తూ ఈ మెగా హ్యాక్‌థాన్‌ను నిర్వహిస్తున్నాం. స్మార్ట్ సిటీస్ నేపథ్యం ఇప్పుడు చాలా హాట్ టాపిక్ అని చెప్పవచ్చు. భవిష్యత్తు నగరాల నిర్మాణం పూర్తిగా ఐటీ ఆధారితంగా ఉంటుంది. ప్రతి చిన్న విషయంలో ఐటీని ఆనుసంధానం చేసే అవకాశం ఉంది. దీని ప్రాధాన్యం గుర్తించి హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్(హైసియా) హైదరాబాద్ హ్యాకర్స్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఐటీ నిపుణుల ఉంచి మంచి స్పందన వచ్చింది. సుమారు 200 మంది నిపుణులు ఇందులో పాల్గొంటున్నారు.

-రమేష్ లోగనాథన్, అధ్యక్షుడు, హైసియా

నగరాలు డిజిటల్‌గా మారాలి

దేశంలో మొబైల్ ఫోన్స్ జనాభాను మించిపోతున్నాయి. అంటే మనుషులంతా డిజిటల్‌గా మారుతున్నారన్న మాట. అదే సమయంలో నగరాలు డిజిటల్‌గా మారాల్సిన అవసరం ఉంది. డిజిటలైజేషన్ వల్ల వినూత్న మార్పులు వస్తాయి.భవిష్యత్‌ను అద్భుతంగా ఊహించే వారికి హ్యాక్‌థాన్‌లు మంచి వేదికలుగా నిలుస్తాయి. సామాజిక అంశాల నేపథ్యంతో ఐటీ నిపుణులను, విద్యార్థులను ప్రోత్సహించేలా నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాల ద్వారా మంచి ఫలితాలు రాబట్టవచ్చు. మన దేశంలో 100 స్మార్ట్ సిటీల నిర్మాణం అనేది ప్రభుత్వ పథకం. అయితే దానికి అవసరమైన అన్ని రకాల అప్లికేషన్‌లను రూపొందించాల్సిన బాధ్యత ఐటీ నిపుణులపైనే ఉంటుంది.

-డాక్టర్ రమేష్ రాస్కర్, ఎంఐటీ ప్రొఫెసర్

ఇంజనీరింగ్ విద్యార్థులకు నైపుణ్యానికి పరీక్ష

ఇంజనీరింగ్ పూర్తి చేసినా ఉద్యోగం రాని రోజులు. కానీ టెక్నాలజీ స్టార్టప్‌లతో ఆ పరిస్థితి మారిపోయింది. ఆలోచనలు ఉంటే చాలు వాటిని అప్లికేషన్స్‌గా మార్చే టెక్నాలజీ ఇప్పుడు అందుబాటులో ఉంది. అందుకు సహాయం చేసేలా ఐటీ నిపుణులు వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నారు. తాజాగా నగరంలో నిర్వహిస్తున్న మెగా హ్యాక్‌థాన్ కార్యక్రమం ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్యానికి పరీక్ష లాంటిదని చెప్పవచ్చు.

-అశ్విని జిల్లెల్ల, బి.టెక్ ఫైనల్ ఇయర్.

కొత్తగా ఆలోచించే వారికి మంచి వేదిక

కాలేజ్‌కు వెళ్లే వచ్చే నాలెడ్జ్ కన్నా ఇక్కడ తెలుసుకుంటున్నది చాలా ఎక్కువగా ఉంది. కెరీర్ పరంగా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కళాశాల స్థాయిలో కొత్తగా ఆలోచించే ఇది మంచి వేదిక అని చెప్పవచ్చు. నేను హెల్త్ మి అవుట్ అనే నేపథ్యంలో ఒక అప్లికేషన్ చేయాలని ఇక్కడకు వచ్చాను. 24 గంటల్లో నా ఆలోచనకు యాప్ రూపం ఇవ్వడం అంటే చాలా టెన్షన్‌గా ఉంది.

-ప్రశాంత్, ఇంజనీరింగ్ విద్యార్థి.

కళాశాల స్థాయిలో యాప్స్‌పై సంపూర్ణ అవగాహన

టెక్నాలజీ స్టార్టప్ కల్చర్ విస్తృతం కావడంతో కళాశాల స్థాయిలోనే యాప్‌ల రూపకల్పనపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగింది. హైదరాబాద్ లో హ్యాక్‌థాన్ వంటి ఈవెంట్ల ద్వారా విద్యార్థులను ప్రోత్సహిస్తుండడంతో ఉత్సాహం కలుగుతోంది.

-ఐశ్వర్య, చిన్మయి, జేవీఆర్ ఐటీ కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థులు

ప్రోత్సాహం అవసరం

నేటి తరం విద్యార్థుల్లో ఐటీలో మంచి నైపుణ్యం ఉంది. దాన్ని గుర్తించి, ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు వస్తాయి. లాభం కోసం కాకుండా ఐటీ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలు రూపొందించాలి. మేము హ్యాక్ మానియా పేరుతో ఇంజనీరింగ్ కళాశాల్లో ప్రత్యేకంగా యాప్ డెవలప్‌మెంట్ ఈవెంట్స్‌ను నిర్వహిస్తున్నాం. హైసియా మాలాంటి ఔత్సాహికులను ప్రోత్సహించడం మెగా హ్యాక్‌థాన్‌ను నిర్వహించడం స్ఫూర్తినిస్తోంది.

-రజీ ఫసీ, ప్రణవ్ హ్యాక్‌మాన్ వ్యవస్థాపకులు